# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 16-05-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **వ్యర్థాల సమర్థ నిర్వహణతో ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామాలనూ స్వచ్ఛంగా మార్చేలా కార్యాచరణ వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.**

**2.** **కాళేశ్వరం ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు.**

**3.** **విజయవాడలో ఈ సాయంత్రం భారీ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు.**

**4.** **ఆపరేషన్ సిందూర్ విజయవంతగా నిర్వహించిన భారత సైన్యానికి మద్దతుగా హైదరాబాద్‌లో రేపు తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు.**

**5.** **ఆంధ్రప్రదేశ్‌లో భూముల రీసర్వే పాదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.**

==========================

వ్యర్థాల సమర్థ నిర్వహణతోఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామాలనూ స్వచ్ఛంగా మార్చేలా కార్యాచరణ వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రోజూ సేకరించే వ్యర్థాలను 52 క్లస్టర్లలో గ్రేడింగ్ చేసి విక్రయించడమో, అక్కడి నుంచి తరలించడమో చేయాలన్నారు. ఎక్కడా చెత్తను రోడ్లపై వేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వ్యర్థాలను సమర్థంగా నిర్వహించిన పంచాయతీలు, వ్యక్తులను గుర్తించి అక్టోబరు 2న అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. రోజూ ఇళ్ల నుంచి చెత్త సేకరించి తడి చెత్తను ఎరువుగా మార్చేలా స్వయం సహాయక సంఘాల సభ్యులకు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. పొడి చెత్తను అవసరమైన సంస్థలకు అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

--------------------------

కాళేశ్వరం ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో నిన్న సరస్వతి నది పుష్కరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా పలువురు మంత్రులు సరస్వతీనది పుష్కరస్నానమాచరించారు. అనంతరం నదీమ తల్లికి హారతి ఇచ్చారు. ఆలయ

ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..

..వాయిస్..34 సెకన్లు

-----------------------------

ఆంధ్రప్రదేశ్‌లో డిప్లొమా విద్యార్థులు ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు నిర్వహించిన ఏపీ ఈసెట్-2025 పరీక్ష ఫలితాలు విడుదలైయ్యాయి. ఫలితాలను సెట్ ఛైర్మన్ సుదర్శనరావు, కన్వీనర్ దుర్గాప్రసాద్ గత సాయంత్రం విడుదల చేశారు. ఈ ఫలితాలలో 93.26 శాతం మేర ఉత్తీర్ణత నమోదైందని తెలిపారు. రాష్ట్రంలో 95.80 శాతంతో కృష్ణా జిల్లా మొదటిస్థానంలో నిలవగా 89.34 శాతంతో విజయనగరం జిల్లా చివంరి స్థానంలో నిలిచిందని తెలిపారు.

-----------------------------

ఆపరేషన్ సిందూర్ విజయవంతగా నిర్వహించిన భారత భద్రతా దళాలకు సంఘీభావంగా ఈ సాయంత్రం విజయవాడలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్లు.. భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. ర్యాలీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ సహా కూటమి నాయకులూ పాల్గొంటారని... ఆమె వెల్లడిస్తూ...

...వాయిస్.. 29 సెకన్లు

-----------------------------

ఆపరేషన్ సిందూర్ విజయవంతగా నిర్వహించిన భారత సైన్యానికి మద్దతుగా హైదరాబాద్‌లో రేపు తిరంగ యాత్ర నిర్వహిస్తున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిన్న పార్టీ మహిళా నేతలతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. పార్టీలకతీతంగా తిరంగ యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి పిలుపునిస్తూ...

..వాయిస్.. 32 సెకన్లు

-----------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని చింతలపూడి నుంచి ఖమ్మం జిల్లాలోని ధంసలాపురం వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనులను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిన్న పరిశీలించారు. రహదారి నిర్మాణ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి కింద చేపట్టిన అండర్‌పాస్‌లు, వంతెనలు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

-----------------------------

హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి 2025 పోటీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రపంచ సుందరీ పోటీదారులు ఈరోజు బృందాలుగా ఏర్పడి మూడు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వైద్య పర్యాటకంలో భాగంగా గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిని, మహబూబ్‌నగర్ జిల్లాలోని చరిత్రాత్మక పిల్లలమర్రిని, హైదరాబాద్ శివారులోని ఎకోటూరిజం పార్క్‌ను సందర్శిస్తాయి... కాగా నిన్న యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయాన్ని 10 మందితో కూడిన మిస్ వరల్డ్ పోటీదారుల బృందం సందర్శించింది. స్వామిఅమ్మవార్లను

దర్శించుకొని ఆలయ శిల్ప కళా సంపదను వీక్షించారు. మరో 25 మంది బృందం భూదాన్ పోచంపల్లిలో పర్యటించి చేనేత మగ్గాలను పరిశీలించి నేత పని పై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూముల రీసర్వే, భూ రికార్డుల డిజిటలైజేషన్‌పై కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గుంటూరులో నిన్న కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ...

...వాయిస్.. 35 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని... సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఏలూరులో నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి ఆయన నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేసి... ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని తెలియజేస్తూ...

...వాయిస్... 32 సెకన్లు

======================